జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 21 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# సన్న బియ్యం పేదలకు వరం



**మునగాల ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పేదలకు వరమని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు అన్నారు. మండల పరిధిలోని కృష్ణ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిట్టగనుపుల రమేష్ తన రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చాయి. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం




# యువత మాదకద్రవ్యాలకు, బెట్టింగులకు బానిస కావొద్దు

**క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తా**

**మైదానానికి వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తా**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

రామన్నపేట ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి యువత మాదకద్రవ్యాలకు, బెట్టింగులకు బానిస కావద్దని అందువల్ల యువత జీవితాన్ని కోల్పోతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.ఆదివారం నాడు రామన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్పిఎల్ సీజన్ 3 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సాధించిన టీంకు 20 వేల రూపాయల బహుమతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి స్పాన్సర్ చేసి ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా అందజేశారు. రన్నర్ ఆఫ్ టీంకు 15 వేల రూపాయల బహుమతిని రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ స్పాన్సర్ చేసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూమానసిక ఉల్లాసం కలిగించే క్రీడలపై యువత ఆసక్తి ఎంపొందించుకోవాలని తెలిపారు.క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. ఈ క్రీడా మైదానాన్ని యువకులు క్రీడాకారులు కాపాడుకోవాలని సూచించారు. ఈ మైదానానికి బౌండరీలు ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయిస్తానని . ఐదు లక్షలతో ఓపెన్ జిమ్ తో పాటు ఈ మైదానం పూర్తిగా క్రీడలకు ఉపయోగించే విధంగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్ మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, మాజీ ఎంపిటిసి ఎండి రెహాన్, ఎండి జమీరుద్దీన్,రామిని రమేష్, ఎండి అక్రమ్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టి ఆర్టీసీ బస్సు బోల్తా

**- నలుగురికి తీవ్ర గాయాలు**
**25 మందికి స్వల్ప గాయాలు**



**చింతలపాలెం ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** బైక్ ను ఢీ కొట్టి బస్సు అదుపుత ప్పి బోల్తాపడిన ఘటన చింతలపాలెం మండల కేంద్రంలో చోటుచేసుకుం ది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారడంతో సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి నక్కగూడెం చింత్రియాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు చింతలపాలెం శివారు కట్ట మైసమ్మ గుడి మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 65 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా 25 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలిసిన వెంటనే చింతలపాలెం స్థానికులు, యువకులు సహాయక చర్యలు చేపట్టి బాధితులను బస్సులో నుండి బయటకు తీశారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూర్యాపేట పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు లు తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఖమ్మం రోడ్డులో భారత్ పెట్రోలియం బంక్ పక్కన,జివిఆర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర టైర్ల ఏజెన్సీ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు.వినియోగదారుల నమ్మకం పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.టీవీఎస్ కంపెనీ మేనేజర్ మెహతా సందీప్ కుమార్ మాట్లాడుతూ మీ వాహనాలకు అధిక కాలం తో పాటు మన్నికకు మా టీవీఎస్ టైర్లు ఎంతగానో

# గురువుల బోధనతోనే.. గౌరవప్రద జీవితం .!

నిడమనూరు,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యాబుద్ధులతోనే నేడు సమాజంలో గౌరవ ప్రధముగా జీవిస్తున్నామని మండల పరిధిలోని ముకుందాపురం నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు.నల ంద ఉన్నత పాఠశాలలో 2005-2006 లో పదొవ తరగతి విద్యనభ్యసించిన నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ముకుందాపురం నలంద ఉన్నత



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**నాంపల్లి, ఏప్రిల్ ,20(ప్రజా జ్యోతి):**మండలంలోని వడ్డపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి శేఖర్ ప్రమాదవశాత్తు లారీనీ వెనకనుండి ఢీకొని మరణించారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరమర్శించి, మనోధైర్యం కల్పించారు.అనంతరం రూ. పదివేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వడ్డపల్లి మాజీ సర్పంచ్ వట్టికోటి సుధాకర్, మునుగోడు జాగృతి నాయకులు వట్టికోటి నర్సింహా, సత్తయ్య, పాండు, వెంకటయ్య, గొల్లకొండ యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ బుషిపాక లీలా ప్రియ నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జెట్టబోయిన శ్రీశైలం, వట్టికోటి నరేష్ గౌరారం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎలక్కతుర్తి బహిరంగ సభ స్థలాన్ని సందర్శించిన నాయకులు



**చండూర్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):** ఏప్రిల్ 27 న వరంగల్ ఎలక్క తుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ బహిరంగ స్థలాన్ని ఆదివారం చండూరు మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి వెళ్లి సందర్శించారు. బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలకు, ప్రజలకు అభిమానులకు, మంచినీటి వసతులు, టాయిలెట్ వసతి, కార్లు బైక్ లకు రవాణా సౌకర్యము పార్కింగ్ స్థలములు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు జరుగ౦తున్నాయని పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలను, కార్యకర్తలను వారు కోరారు. సందర్శించిన వారిలోరాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, మాజీ జెడ్పిటిసి అన్నపర్తి సంతోషి శేఖర్, యువజన విభాగం అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావ్, బొడ్డు సతీష్, నక్క సుధీర్, తదితరులు పాల్గొనడం జరిగింది

## మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన - మాజీ చైర్మన్





**చండూరుఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** శనివారం రోజు చండూరు మున్సిపాలిటీ చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శిరంశెట్టి శ్రీధర్ బాబు తల్లి శిరంశెట్టి బాలమ్మ రాత్రి స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసి అక్కడికి చేరుకొని పార్థివాదేహానికి పూలమాలలు వేసి కుటుంబం సభ్యులను పరామర్శించిన చండూర్ మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల వెంకన్న, వారితో గంజి వెంకటేష్, కలెం సురేందర్ రెడ్డి, రాపోలు జగదీష్, గజ్జలు కృష్ణ రెడ్డి, కొత్త అంజి బాబు బోయపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గురువుల బోధనతోనే..గౌరవప్రద జీవితం .!



**నిడమనూరు,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):**ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యాబుద్ధులతోనే నేడు సమాజంలో గౌరవ ప్రధముగా జీవిస్తున్నామని మండల పరిధిలోని ముకుందాపురం నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నారు.నలంద ఉన్నత పాఠశాలలో 2005-2006 లో పదొవ తరగతి విద్యనభ్యసించిన నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ముకుందాపురం నలంద ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దీనికి విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులంత హాజరైయ్యారు.తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎలాంటి హోదాలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారో వారి గురువులకు ఒక్కొక్కరు చెప్పుకుంటూ విలవించారు.దాదాపుగా రెండు దశాబ్దాల తర్వాత ఒకరినొకరు పలకరించుకుంటూ ఒక్కసారిగా తమ ఉపాధ్యాయు లను చూడడంతో భావోద్వేగానికి గురయ్యారు.తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులంతా జీవితంలో స్థిర పడడంతో పూర్వ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తపరిచారు.పూర్వ విద్యార్థులు హాజరై పాఠశాలలో చేసిన చిన్ననాటి అల్లర్లను గురువులు బోధించిన విషయాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంతో గడిపారు.భవిష్యత్తులో తామంతా ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు,రాములు, నాగార్జున,మహమ్మద్ కరీం, మండారి వెంకటేశ్వర్లు,నాగరాజు పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ కేశ శంకర్,చల్ల రవి,పి.నరేష్ చారి, మహేష్,కప్పి ఉపేందర్, మల్లికంటి చంద్ర శేఖర్,రేఖ శ్రీను,శ్వేత, ధనలక్ష్మి,,షేక్ నజీమ,సరిత,వినోద తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభించిన - టిఆర్ ఫౌండేషన్





**చండూరు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** చండూరు మండలం కొండాపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆదివారం టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నిర్వాహకులు బొబ్బల మురళి మనోహర్ రెడ్డి కలిసి ప్రారంభించిన రైతు సేవ సహకార సంఘం, చండూర్ డైరెక్టర్ డోలె నర్సాజీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసివి కాలంలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో తగు నీరు లేక ఇబ్బంది పడుతున్నారు తెలుసుకొని చలివేంద్రం ఏర్పాటు చేసి తగు నీరు అందించే మంచి నిర్ణయం తీసుకున్న టిఆర్ ఫౌండేషన్ వారికి డైరెక్టర్, రైతులు ధన్యవాదములు, అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి , ఇరిగి శివ, ముక్కాముల సైదులు, సిలువేరు శంకరయ్య, ఉప్పునూతల చంద్రయ్య, య. గిరి, సత్తయ్య, గునగంటి లింగయ్య, గిరి శివ, కొత్తపల్లి కృష్ణయ్య, కొత్తపల్లి రవి, కొమ్ము, నరసింహ, ఓర్సు శ్రీను, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సన్మాన పత్రం బహుకరణ



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)** మండలంలోని గోస్కొంధ గ్రామ మాజీ సర్పంచ్ పక్కీరు లావణ్యాదేవేందర్ రెడ్డికి స్థానిక గోసుకొండ పోతన రచయిత డా.పాండాల మహేశ్వర్ సుకృత వరేణ్యుల మాజీ సర్పంచ్ సన్మాన పత్రం బహుకరణ చేశారు. లావణ్య ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవేందర్ దంపతులు అఃటూ చక్కని సేవాదృక్పథం కలిగిన పుణ్యసుకృత వరేణ్యులు అంటూ చక్కటి సీసమాళిక వృత్తాలలో భావవ్యక్తీకరణ చేశాడు. కవి పాండాల మహేశ్వర్ గోస్కొంధ యువకులు జేజేల మల్లేశం మన్నే శ్రీనివాస్ రెడ్డి మునుకుంట్ల సుమన్ మల్లేశ్ గౌడ్ భూపాలరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ చేసిన సేవా కార్యక్రమాలు చేయబోయే కార్యక్రమాల గూర్చి ఆనందోత్సాహాలతో చర్చోపచర్చల ద్వారా చక్కటి మనో వికాస దృక్పథంతో సాగుతున్న మీ భవిష్యత్తు అంతా ఆనందంగా సంఘశ్రేయంగా సాగాలని యువత మీ వెన్నంటి ఉంటుంది అని జేజేల మల్లేశ్ అన్నారు. సర్పంచ్ చేసిన సేవలు శ్లాఘనీయమనీ మానవతా మూర్తులు అంకిత భావానికి నిదర్శనం అని కవి డా.పాండాల మహేశ్వర్ చెప్పారు. సర్పంచ్ సేవలు అమూల్యమైనవనీ మునుకుంట్ల సుమన్ మల్లేష్ అన్నారు. లావణ్యా దేవేందర్ ఆధ్యాత్మికం చింతనను పెంపొందిస్తూ వెంకటేశ్వర ఆలయం నిర్మిస్తే మీ పేరు తరతరాలుగా గుర్తించుకుంటారనీ మీ సేవలు అనితర సాధ్యమని మన్నే శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ సేవలను కొనియాడారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**మునగాల ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి):-**మునగాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర రథసారధి ,అమరావతి, రూపశిల్పి, విజనరి లీడర్ స్ఫూర్తి ప్రదాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ ఓరుగంటి ప్రభాకర్, జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి కృష్ణారెడ్డి , రాష్ట్ర ఎస్ఎస్సి కార్యవర్గ సభ్యులు శ్రీమన్నారాయణ, పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్ రావు , పూర్ణ శంకర్ , వసంత కుమార్ , తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ముకుందాపురం లోగల వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అలాంటి గొప్ప నాయకుడు అడుగుజాడల్లో నడవడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఆ పార్టీ సేవలో ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఇలాంటి జన్మదినోత్సవాలు చంద్రబాబు మరెన్నో జరుపుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.



# సన్న బియ్యం పేదలకు వరం



కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేతం రామిరెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉప్పుల యుగేందర్ రెడ్డి, ఏనుగుల నాగేశ్వరరావు, సారెడ్డి అంజిరెడ్డి, లింగయ్య, రామచంద్రు, దస్తగిరి, పాషా, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

**మునగాల ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పేదలకు వరమని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు అన్నారు. మండల పరిధిలోని కృష్ణ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిట్టగనుపుల రమేష్ తన రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చాయి. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. అవి తినలేక పేద ప్రజలు అమ్ముకున్నారని.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసి తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టారు. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. దింతో రమేష్ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు సహపంక్తి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ సన్న బియ్యంతో పేదల కడుపు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి, తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ

# పురస్కరించుకొని ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటాల పంపిణీ



**మునగాల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలపరిధిలోని కలకోవగ్రామంలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆదివారంగ్రామంలో చిత్రపటాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకా ర్యదర్శి పాతకోట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించడంజరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలకోవ గ్రామవాసి అయినా చిర్రా గోపరాజు ఎస్సై (హైదరాబాద్) మాదాపూర్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై గోపరాజు చేతిలోనే కదా అంబేద్కర్ చిత్రపటాలను ఇంటింటికీ పంపిణీ చేయడంజరిగింది,ఈసందర్భంగా వారుమాట్లా డుతూ,ప్రతిఒక్కరు గ్రామంలో చైతన్యవంతమై ఉన్నత చదువులు చదివిఉద్యోగాలు సాధించాలని,లక్ష్యం తో చదువుకోవాలని,యువత ఇంటర్మీడియట్,డిగ్రీ, మధ్యలోనే చదువులను ముగించడం వలన యువత పెడదారి పట్టే మార్గం ఉన్నదని, ప్రతి ఒక్కరు కూడా చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,కోరారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులువారు రాసినటువంటి రాజ్యాంగ పొలాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతకు మీరంతాఆదర్శం కావాలని ప్రతిఒక్కరుఉన్నత చదువులుచదివిఉన్న త ఉద్యోగాలనుసంపాదించాలని ఈసందర్భంగాకోరారు, ఈకార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు,మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్,మాజీఉపసర్ప ంచ్ పాతకోట్ల బాలయ్య,బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి ఏసుబాబు,స్వేరో మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, కుడుము ల వెంకటేశ్వర్లు,పాతకోట్ల లింగయ్య,మునగలేటి తిరపయ్య, కుడుముల బిక్షం,మునగలేటి శ్రావణ్,మునగలేటి విగ్నేష్, మునగలేటి వెంకటేష్, కుంబజడ వీరస్వామి, బచ్చలకూరి సత్యం, పాతకోట్ల సురేష్, మునలేటి వీరయ్య, గద్దల నాగయ్య, బచ్చలకూరి రాజేష్, ఉప్పరి వంశీ, గద్దల ఋషి, ఉప్పరి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):**నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూర్యాపేట పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు లు తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఖమ్మం రోడ్డులో భారత్ పెట్రోలియం బంక్ పక్కన,జివిఆర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర టైర్ల ఏజెన్సీ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు.వినియోగదారుల నమ్మకం పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.టీవీఎస్ కంపెనీ మేనేజర్ మెహతా సందీప్ కుమార్ మాట్లాడుతూ మీ వాహనాలకు అధిక కాలం తో పాటు మన్నికకు మా టీవీఎస్ టైర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఎన్నో ఏళ్లుగా టీవీఎస్ కంపెనీ ప్రజల మన్ననలు పొందుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు బండారు రాజా,సుధా బ్యాంకు డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు,కొత్త మల్లికార్జున్,తప్పీ గాంధీ,గోపారపు రాజు,ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్, అడ్వకేట్ నారాయణ పిచ్చిరెడ్డి,సూర్యాపేట టీవీఎస్ షోరూం డీలర్ కర్నాటి నాగేశ్వరరావు, గుడిపాటి రమేష్, వంగవీటి ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి పేరూరి అశోక్ కుమార్, ఉపేందర్, నరేంద్రుని మనోహర్ నిర్వాహకులు వంగవీటి భరత్ కుమార్,భవాని తదితరులు పాల్గొన్నారు.



# యేసు క్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి

**- పాస్టర్ మామిడి క్రిస్టఫర్**



**పెన్ పహడ్ మండలం ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):.** ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్ మామిడి క్రిస్టఫర్ అన్నారు. ఆదివారం అన్నారం ఎన్ కృపా మినిస్ట్రీస్ చర్చి సమీపంలో కృపమినిస్ట్రీస్ చర్చిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా పాస్టర్ మామిడి క్రిస్టోఫర్ మాట్లాడుతూ. యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడాని కే భూమిపై మళ్లీ అవతరించారని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాల్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ,సహనం,శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు. మానవుల పాప పరిహారార్థం భూలోకానికి దేవ దేవుడు వచ్చి లోక కళ్యాణార్థం గా పాపము లేని ఏకైక సత్యదేవుడైన ఏసుక్రీస్తు మాత్రమే చనిపోయి తిరిగి లేచినారు అని అన్నారు. అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని, ఒకరిపట్ల ఒకరు ప్రేమతో, దయాగుణం తో వ్యవహరించాలని అన్నారు.40 మంది విశ్వాసులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు ఆయన ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెస్సి అమ్మ మామిడి లక్ష్మమ్మ , యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలు77 మంది గైర్హాజరు

**- మండల విద్యాధికారి సలీం షరీఫ్**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, కె ఎస్ ఎస్ బి ఎం బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని, విధి నిర్వహ ణలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. కె ఎస్ ఎస్ బి ఎం బాలికల ఉన్నత పాఠశాలలో 204 మంది విద్యార్థులకు గాను 30 మంది గై ర్హాజరు కాగా 174 మంది హాజరయ్యారు. బాలుర ఉన్నత పాఠశాలలో 224 మంది విద్యార్థులకు గాను 29 మంది గైర్హాజరు కాగా 195 మంది హాజర య్యారు. సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డిలో 236 మంది విద్యార్థులకు గాను 18 మంది గైర్హాజరు కాగా 218 మంది హాజరయ్యారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డును ప్రతిరోజు కచ్చితంగా తీసుకురావాలని లేనిఎ డల పరీక్షలకు అనుమతించరని తెలియజేశారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా జి రాజు, సుశీల, వెంకటేశ్వరమ్మ, డిపార్ట్మెంటల్ అధికారులుగా డి వెంకటేశ్వర్లు, పి గోవిందు, మార్కండేయ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు విజన్ ఉన్న నాయకుడు దూర దృష్టి ఉన్న నాయకుడు తెలుగు రాష్ట్రాల్లో గణనీయమైన అభివృద్ధి చేసినటువంటి ఘనత అదేవిధంగా ఐటీ సెక్టార్ నీ అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొంపెల్లి అశోక్ టౌన్ అధ్యక్షులు కొంపెల్లి సైదులు గౌడ్, సీనియర్ నాయకులు అరూరు సత్తయ్య మేడి చిన్న లింగయ్య బోడ విజయ్ కుమార్ నోముల వెంకటేష్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరుమర్తి జన్మదిన వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి అని ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా నిరంతర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని మళ్లీ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యనే రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ ఏఎంసీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య, పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు కొలను సతీష్ గౌడ్,అరూరి శ్రీశైలం,జనగాం నరసింహ,యాకారి నరేందర్, పోలేపల్లి సత్యనారాయణ,ఆగు అశోక్, జిట్టా శేఖర్, నేలపట్ల సంతోష్,మద్రి జలం ధర్ రెడ్డి, గండమల్ల శంకర్, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సన్మానించిన - హన్మకొండ జిల్లా సగర సంఘం సభ్యులు



**చండూరు ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** ఆదివారం హన్మకొండ జిల్లా లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న నల్లగొ ండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్ ని ప్రధాన కార్యదర్శి బలుగురి కరుణాకర్ సాగర్ ను ఘనంగా సన్మానించిన హన్మకొండ జిల్లా సగర సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సాగర్, పలు జిల్లాల నుంచి సగర సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సార్ జన్మదిన వేడుకలు




**రామన్నపేట ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సార్ జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్ల పంపిణీ చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం మాజీ సర్పంచులు రేఖ యాదయ్య జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బదుల రమేష్ అంతటి రమేష్ ముక్కామల దుర్గయ్య ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు కూనూరు ముత్తయ్య జంగిలి నరసింహ కోళ్ల కిషన్ మిర్యాల మల్లేశం లవణం రాము బాలగోని శివ ఎండి అజాజ్ గోదాస్ ప్రవీణ్ బండ శ్రీనివాస్ రెడ్డి గంగుల రాఘవరెడ్డి గుండు రమేష్ ముక్కాబుల నరేందర్ బోయపల్లి నాగరాజు నకరికంటి కుమార్ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి ఎడ్ల రామచంద్రారెడ్డి నీల దామోదర్ బొడ్డుపల్లి రాజు కన్నెబోయి న వెంకటేష్ నల్ల సైదులు రేమడాల వెంకటేష్ కడారి శివఎడ్ల సురేష్ ఎండి మోసబ్ బాసాని రాజు మోటి రవీందర్ నర్రా విజయ కల్లూరి నరేష్ మేడి కృష్ణ కల్లెం స్వామి కర్రెశ్రీను కుక్కుసాయి గట్టు నరేష్ మల్లయ్య శ్రీను యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# సిపిఎం పాదయాత్ర జయప్రదం చేయండి

**- సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఏప్రిల్ 29న చలో కలెక్టరేట్ సిపిఎం పాదయాత్ర మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు మారుతున్నారు కానీ పనితీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సమస్యలను తరబడి నాన్చుతున్నారని జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా ఉందని రెండు దశాబ్దాలు కావస్తున్న బస్వాపురం రిజర్వాయి పనులు ఇంతవరకు పూర్తి కాలేదని మూసి జల కాలుష్యంతో ప్రజల బతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని గోదావరి కృష్ణ జలాలను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ధర్మారెడ్డి పల్లి పిలాయపల్లి బునాది కాని కాలువ పనులు ఇంతవరకు పూర్తిస్థాయిలో పూర్తికాలేదు కాలువలతో ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ సమస్యలకు పాలకుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎయిమ్స్ పనులు ఇంకా పెండింగ్లో ఉన్నవని పూర్తిస్థాయి వైద్యం అందడం లేదని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి అధ్వాన స్థితిలో ఉందని పేదలకు వైద్యాన్ని అందుబాటులో తేవడంలో ప్రభుత్వాలు చేతగానితనంగా కనిపిస్తున్నాయని మరోవైపు ప్రభుత్వ విద్య బలహీనపడి ప్రైవేట్ విద్యా రాజమేలుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేయాలని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని సరైన వసతులు లేక హాస్టల్లో స్కూల్లో దర్శనమిస్తున్నాయని ఆవరణ వ్యక్తం చేశారు అనేక చోట్ల భూ సమస్యలు ఉన్న ఇప్పటివరకు పరిష్కరించలేదని ఇంతవరకు ఎక్కడ కూడా ఇంటి స్థలాలు పంపిణీ చేయకుండా ఇంటి స్థలాల కోసం పోరాటాలు నిర్వహించిన వారి పైన అక్రమ కేసులు పెట్టి అరెస్టులకు ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. ఇప్పటికే నిర్మాణమైనటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయలేదని వెంటనే నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి నాయకులు ఉప్పునూతల యాదగిరి చుక్క రజినీకాంత్ ఎలగందుల రాజయ్య పోతగల అనసూయ బిజిలి శ్రీనివాస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టి ఆర్టీసీ బస్సు బోల్తా

**- నలుగురికి తీవ్ర గాయాలు 25 మందికి స్వల్ప గాయాలు**







**చింతలపాలెం ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి) :** బైక్ ను ఢీ కొట్టి బస్సు అదుపుతప్పి బోల్తాపడిన ఘటన చింతలపాలెం మండల కేంద్రంలో చోటుచేసుకుం ది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారడంతో సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి నక్కగూడెం చింత్రియాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు చింతలపాలెం శివారు కట్ట మైసమ్మ గుడి మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 65 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా 25 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలిసిన వెంటనే చింతలపాలెం స్థానికులు, యువకులు సహాయక చర్యలు చేపట్టి బాధితులను బస్సులో నుండి బయటకు తీశారు. స్థానికులు తమ సొంత వాహనాల్లో స్వల్పంగా గాయపడిన బాధితులను స్థానిక ఆస్పత్రులకు, తీవ్రంగా గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో మేళ్లచెరువు ఆసుప త్రికి అక్కడ నుండి హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే చింతలపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, వాహన లోపం వంటి కోణాల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అమెరికా ఉపాధ్యక్షులు జేడి వాన్స్ గో బ్యాక్: డివైఎఫ్ఐ




**చిట్యాల ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)బీ** డివైఎఫ్ఐ చిట్యాల మండల మహాసభ చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధి గా హాజరైన జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ స్వేచ్ఛ, వాణిజ్యం పేరుతో భారత దేశం వ్యవసాయం, పాడి పరిశ్రమ, చేపలు పట్టడం వంటి అంశాలపై అమెరికాతో అసమాన ఒప్పందాలు చేసుకోబోతున్నదని మహేష్ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న అమెరికా ఉపాధ్యక్షులు జేడి వాన్స్ మన దేశానికి వస్తుందటంతో వాన్స్ గో బ్యాక్ భారత దేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో నిరసనలు తెలుపుతున్నాము అన్నారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్ డి ఏ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్య వాదం ముందు పూర్తిగా లొంగిపోయిందని విమర్శించారు. ఒకవైపు అమెరికా సుంకాల పెంపుతో ప్రపంచ వాణిజ్య యుద్ధం తీసుకొస్తుంది అన్నారు. అలాంటి అమెరికా తో ఎలాంటి ఒప్పందలు చేసుకోవద్దు అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ వేసి వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రమేష్,మండల అధ్యక్షులు పంది నరేష్, మండల కార్యదర్శి వడ్డగోని మహేష్, పిట్టంపల్లి మాజీ ఉప సర్పంచ్ మెట్టు పరమేష్, అవిశెట్టి కిరణ్,దేశబోయిన నర్సింహా, కూనూరు గణేష్,బాతరాజు గోపాల్, గోలి సాయి కిరణ్, అరూరి పవన్, మెట్టు వెంకన్న, బాతరాజు వంశీ, మెట్టు లింగస్వామి, బూడిద వెంకటేష్, జక్కల సతీష్, ఉపేందర్, రామలింగం, బూర్గు గోపి క్రిష్ణ, అవిశెట్టి మహేష్, మచ్చేందర్, శ్రేయన్స్, విగ్నేష్, పునీత్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.